# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 13 సంచిక : 31 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 5 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :31 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 5 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





## ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

- సుమారు 3.29 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.13,000 జమ
- ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం.. సీఎంవో అనుమతి కోసం నిరీక్షణ
- వచ్చే వారం లేదా రెండు వారాల్లో నిధులు విడుదలయ్యే అవకాశం

ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలపగా, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి తుది అనుమతి రావడమే మిగిలి ఉంది. సీఎంవో నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన

- మిగతా 2లో

## ఫ్లైదుబాయ్ ఘటన తరహాలో దాడులు చేయండి..
### అల్ ఖైదా మద్దతు పత్రిక పిలుపు

- అమెరికా, ఇజ్రాయెల్ విమానాలపై దాడులకు అల్ ఖైదా మద్దతుదారుల పిలుపు
- ఇటీవలి ఫ్లైదుబాయ్ హైజాక్ యత్నాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచన
- 9/11 దాడులను గుర్తుచేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కథనం
- 'అల్ బయాన్' అనే వారపత్రికలో ఈ మేరకు పిలుపునిచ్చిన ఉగ్రవాదులు

- మిగతా 2లో





## అది ఆగ్రహం కాదు, ఉత్సాహం..
### జైరాం రమేశ్‌కు చంద్రబాబు, లోకేశ్ కౌంటర్

- మదనపల్లె సభపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ట్వీట్
- ప్రజాగ్రహం అంటూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు
- తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్
- అది ప్రజల ఉత్సాహమే తప్ప ఆగ్రహం కాదని చంద్రబాబు వివరణ
- వాస్తవాలు తెలుసుకోకుండా ట్వీట్ చేస్తారా అంటూ లోకేశ్ ఫైర్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. వాస్తవాలు తెలుసుకోకుండా, తప్పుడు సమాచారం ఆధారంగా వ్యాఖ్యలు చేయడం ఏంటని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అది ప్రజాగ్రహం కాదని,

- మిగతా 2లో



## జైరాం.. మీరింత తొందరపడతారని నేను అనుకోలేదు

- జైరాం రమేశ్ పోస్టుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం
- ఏపీ సభలో కనిపించింది ప్రజల ఉత్సాహమేనని స్పష్టీకరణ
- అది ప్రజాగ్రహమంటూ జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- కాంగ్రెస్ నేతపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీవ్ర అభ్యంతరం
- అన్నమయ్య జిల్లా సభ ఘటనపై సోషల్ మీడియాలో మాటల యుద్ధం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్‌పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో స్పందించారు. "జైరాం, నమ్మలేకపోతున్నాను. మీరింత తొందరపడతారని

- మిగతా 2లో

## 3డీ ప్రింటింగ్ తో పేదల ఇళ్లు..
### చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు

- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్రమంత్రి హామీ
- బుర్రిపాలెంలో 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో పైలట్ ప్రాజెక్టు
- 2029 నాటికి పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్ అన్న శివరాజ్‌సింగ్ చౌహాన్



ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

- మిగతా 2లో

## విమానాన్ని కూల్చేయాలనుకున్నా: ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం



- ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేయాలన్నది తన ప్లానేనన్న కోపైలట్
- విచారణలో నేరాన్ని అంగీకరించిన హమామ్ అల్-హమామీ
- కెప్టెన్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి దాడి చేశానని వెల్లడి
- హమామ్ సోషల్ మీడియాలో వేలకొద్దీ ఉగ్రవాద పోస్టుల గుర్తింపు
- ఈ కుట్ర వెనుక ఉగ్రసంస్థల హస్తంపై ఇజ్రాయెల్, సౌదీ ఏజెన్సీల దర్యాప్తు

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# షైదుబాయ్ ఘటన తరహాలో దాడులు చేయండి..

## అల్ ఖైదా మద్దతు పత్రిక పిలుపు

అంతర్జాతీయంగా మరోసారి ఉగ్రవాద దాడుల కలకలం రేగింది. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన విమానాలపై దాడులు చేయాలంటూ అల్ ఖైదా మద్దతుదారులు పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఫ్లైదుబాయ్ విమాన హైజాక్ యత్నాన్ని, 2001 సెప్టెంబర్ 11 దాడులను స్ఫూర్తిగా తీసుకుని 'కాపీక్యాట్ దాడులు' (అచ్చం అలాంటి దాడులే) చేయాలని తమ పత్రిక ముఖంగా రెచ్చగొట్టారు. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా భద్రతా ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. అల్ ఖైదా మద్దతుతో నడుస్తున్న 'అల్ బయాన్' అనే అరబిక్ వారపత్రిక ఈ మేరకు ఓ కథనాన్ని ప్రచురించింది. "యుద్ధం ఇంకా ముగియలేదు. జియోనిస్టులు, అమెరికన్లు, ఇస్లాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఇతర అవిశ్వాసులను మోసుకెళ్లే విమానాలు ఇంకా ఆకాశంలో ఎగురుతూనే ఉన్నాయి. సెప్టెంబర్ 11, సెప్టెంబర్ 30న జరిగినట్లుగా వాటిని లక్ష్యంగా చేసుకోవచ్చు" అని ఆ కథనంలో పేర్కొన్నారు. 9/11, ఫ్లైదుబాయ్ ఘటనలకు సంబంధించిన చిత్రాలను కూడా దీనికి జోడించారు. కొద్ది రోజుల క్రితం దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని నేలకూల్చేందుకు విఫలయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ విమాన కో-పైలట్, కాక్‌పిట్‌లోని గొడ్డలితో కెప్టెన్‌పై దాడి చేసి విమానాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనలో విమానం వేగంగా కిందకు దూసుకెళ్లి పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. ఈ హైజాక్ యత్నానికి పాల్పడిన కో-పైలట్ ఒమన్‌కు చెందినవాడని, అతనికి తీవ్రవాద భావజాలం ఉందన్న కారణంతో గతంలోనే ఒమన్ అధికారులు విమానాలు నడపకుండా నిషేధం విధించారని దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలోనే అల్ ఖైదా మద్దతుదారులు ఈ ఘటనను ఓ విజయంగా చిత్రిస్తూ దాడులకు పిలుపునివ్వడం గమనార్హం. శనివారం టెలిగ్రామ్ ఛానళ్లలో ఈ పోస్ట్ సర్క్యులేట్ అయినప్పటికీ, ఆ తర్వాత దానిని తొలగించినట్లు తెలుస్తోంది.

# అది ఆగ్రహం కాదు, ఉత్సాహం..

- మొదటి పేజీ తరువాయి

ప్రజల ఉత్సాహం అని స్పష్టం చేస్తూ ఘాటుగా బదులిచ్చారు.

### అసలేం జరిగింది?

ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' పనుల ప్రారంభోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతుండగా, సభలో ఉన్న కొందరు యువకులు కేకలు, అరుపులతో కాస్త గందరగోళం సృష్టించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని, వారిని శాంతపరిచి ప్రసంగం సజావుగా సాగేలా చూశారు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సులేమాన్ ఖాన్ అనే నెటిజన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. 'మొదట ఉద్యోగాలు ఇవ్వండి' అంటూ సభలోని వారు నినాదాలు చేశారని తప్పుడు సమాచారాన్ని జోడించాడు. ఈ పోస్టును జైరాం రమేశ్ రీపోస్ట్ చేస్తూ, "ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందో ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ప్రజలను నిశ్శబ్దంగా మార్చాల్సి వచ్చింది" అని వ్యాఖ్యానించారు.

### చంద్రబాబు, లోకేశ్ తీవ్ర స్పందన

జైరాం రమేశ్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "జైరాం జీ, జరిగిన దానికి మీ వ్యాఖ్యానానికి ఏమాత్రం సంబంధం లేదు. మీరు దేన్నైతే ప్రజాగ్రహం అని తప్పుగా చిత్రీకరించాలని చూస్తున్నారో, అది వాస్తవానికి ప్రజల నుంచి వచ్చిన అపూర్వమైన, ఉత్సాహపూరితమైన స్పందన. సభలో వారి ఉత్సాహం అధికంగా ఉండటంతో, కార్యక్రమం సజావుగా సాగేందుకు నేను జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ప్రజల ఉత్సాహాన్ని ఆగ్రహంగా పొరబడటం చూస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలకు మీరు ఎంత దూరంగా ఉన్నారో అర్థమవుతోంది. రాజకీయ ప్రేరేపిత సోషల్ మీడియా కథనాలతో వాస్తవాలను మార్చలేరు" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

మంత్రి నారా లోకేశ్ కూడా ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందించారు. "ఫేక్ న్యూస్‌ను తయారుచేసేది ఇలాగే. సీనియర్ కాంగ్రెస్ నేతలు వాస్తవాలను కూడా సరిచూసుకోకుండా దాన్ని ప్రచారం చేస్తారు. ఉద్యోగాలు కావాలంటూ ఆర్థిక మంత్రి ప్రసంగానికి స్థానిక యువత అంతరాయం కలిగించారన్నది పూర్తిగా అవాస్తవం. ప్రజలతో సాధారణ సంభాషణను ఉద్దేశపూర్వకంగా కత్తిరించి, వక్రీకరించి కట్టుకథ అల్లుతున్నారు. జైరాం రమేశ్ గారూ, మీలాంటి సీనియర్ నేత ట్వీట్ చేసే ముందు వాస్తవాలు సరిచూసుకోవాలి. ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం తగదు. ఆ అబద్ధాన్ని తొలగించండి" అని లోకేశ్ డిమాండ్ చేశారు.

# 'కమర్షియల్'కు క్వీన్ ఆమెనా..?

- సీనియర్‌ను రానివ్వకుండా... మొత్తం కమర్షియల్‌ను 'అమ్మ' కంట్రోల్‌లోకి తీసుకున్నారా?
- 'అమ్మ' ప్రసన్నమైతేనే పని ముందుకా?
- వెసల్‌కు బెర్త్ కావాలంటే ఒక రేటు ఉందా?
- డబ్బులు ఇస్తే బెర్త్‌పై పని... ఇవ్వకపోతే యాంకరేజ్‌కా?
- "పైవారికి ఎవరి వాటా వారికి పంపిస్తా" అంటున్నారన్న ఆరోపణల్లో నిజమెంత?
- ఆన్‌లైన్ సిస్టమ్ ఉన్నా పర్సనల్‌గా కలవాల్సిందేనా?
- జూనియర్ స్టాఫ్‌ను సొంత పనులకు వాడుకుంటున్నారా?
- 'గ్రీన్ ఎనర్జీ' వెనుక అసలు కథేంటి?
- విజిలెన్స్ ఉన్నా ఫోన్, మెయిల్ పనిచేయవా?
- గతంలో సీబీఐ రైడ్ జరిగినా మార్పు రాలేదన్న ప్రచారంలో నిజమెంత?

'పెన్ పవర్' ఇన్వెస్టిగేషన్ గ్రౌండ్ రిపోర్ట్ । ఎపిసోడ్--2

**ఇన్వెస్టిగేషన్ నెట్ వర్క్ , పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 04 :** విశాఖపట్నం పోర్టు కమర్షియల్ డిపార్ట్‌మెంట్‌లో అసలు ఎవరి మాట నడుస్తోంది? రూల్స్ ప్రకారం వ్యవస్థ నడుస్తోందా? లేక మొత్తం వ్యవస్థ ఒకే అధికారి కంట్రోల్‌లోకి వెళ్లిందా? పోర్టు వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఆ చర్చలో పదేపదే వినిపిస్తున్న పేరు కాకుండా ఒకే పిలుపు- 'అమ్మ'

### సీనియర్‌ను రానివ్వకుండా... టోటల్ కంట్రోల్?

కమర్షియల్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అధికారి ప్రత్యక్షంగా వ్యవహారాల్లోకి రాకుండా, కీలకమైన నిర్ణయాలన్నీ తన కంట్రోల్‌లోనే ఉండేలా 'అమ్మ' వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ఫైల్ ముందుకు వెళ్లాలి? ఏది పెండింగ్‌లో ఉండాలి? ఎవరికి ముందుగా అప్రూవల్ రావాలి? ఎవరు వెయిట్ చేయాలి? ఏ వెసల్‌కు బెర్త్ ఇవ్వాలి? అన్న విషయాల్లో ఒకే వ్యక్తి ప్రభావం ఎంత ఉందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. సీనియర్ అధికారులకు పూర్తి సమాచారం వెళ్తోందా? లేక కమర్షియల్‌లోనే కథ ముగుస్తోందా?

### ప్రతి వెసల్‌కు ఒక 'రేటు' ఫిక్స్ చేశారా?

పోర్టుకు వచ్చే ప్రతి కార్గో వెసల్‌కు బెర్త్ ఇవ్వడానికి ఒక అనధికారిక రేటు ఫిక్స్ చేశారన్న సమాచారం కొన్ని వర్గాల నుంచి వినిపిస్తోంది. నిజంగా అలాంటి రేటు ఉందా? ఉంటే ఎవరు నిర్ణయిస్తున్నారు? ఏజెంట్‌తో ఎవరు మాట్లాడుతున్నారు? పేమెంట్ ఎక్కడ జరుగుతోంది? బెర్తింగ్ ప్రోగ్రామ్‌కు ముందు డీల్ జరుగుతోందా? లేక బెర్త్ వచ్చిన తర్వాత మొదలవుతోందా? వెసల్ బెర్తింగ్ రికార్డులు, ఏజెంట్ కమ్యూనికేషన్, ఫైల్ మూవ్‌మెంట్ బయటకు వస్తే నిజం తేలుతుంది.

### "పైవారికి వాటా పంపిస్తా" అంటున్నారా?

"నాకు మాత్రమే కాదు... పైవారికి ఎవరి వాటా వారికి పంపిస్తా" అన్న తరహాలో బహిరంగంగా మాట్లాడుతున్నారన్న సమాచారం. అసలు ఆ 'పైవారు' ఎవరు? నిజంగానే ఎవరికైనా వాటాలు వెళుతున్నాయా? లేక పై అధికారుల పేర్లు చెప్పి ఏజెంట్లను భయపెడుతున్నారా? ఈ ఆరోపణ నిజమైతే విచారణ 'అమ్మ' దగ్గర ఆగకూడదు. డబ్బు వెళ్లే చివరి పాయింట్ వరకు వెళ్లాలి.

### డబ్బులు ఇస్తే బెర్త్... లేకపోతే యాంకరేజ్?

వెసల్ బెర్త్ మీదకు వచ్చిన తర్వాత మరో రకం ఒత్తిడి మొదలవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. "పని సరిగ్గా జరగడం లేదు." "కార్గో హ్యాండ్లింగ్ స్లోగా ఉంది." "పర్ఫార్మెన్స్ బాగోలేదు." అంటూ ఏజెంట్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారట. అక్కడే అసలు ప్రశ్న. డబ్బులు ఇస్తే అదే వెసల్ బెర్త్‌పై కొనసాగుతుందా?

డబ్బులు ఇవ్వకపోతే : "యాంకరేజ్‌కు షిఫ్ట్ చేయండి" అనే ఆదేశం వస్తుందా? ఎందుకంటే ఒక వెసల్‌ను బెర్త్ నుంచి యాంకరేజ్‌కు పంపడం వల్ల షిప్పింగ్ కంపెనీకి సమయం, ఇంధనం, నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఈ విషయంలో వెసల్ పర్ఫార్మెన్స్ రిపోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ వివరాలు, షిఫ్టింగ్ ఆర్డర్లు, యాంకరేజ్ రికార్డులు, ఏజెంట్ కంప్లైంట్లు, బయటకు రావాలి. డబ్బు ఇచ్చిన వెసల్‌కు ఒక రూల్... ఇవ్వని వెసల్‌కు మరో రూల్ అమలవుతోందా? అన్నది తేలాలి.

**'అమ్మ' సంతకం కోసం పడిగాపులా? :** కమర్షియల్‌లో సంతకం కోసం ఏజెంట్లు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఫైల్ కంప్లీట్. డాక్యుమెంట్స్ కంప్లీట్. ఆన్‌లైన్ అప్లికేషన్ కంప్లీట్. అయినా---

**'అమ్మ'ను పర్సనల్‌గా కలవకపోతే అప్రూవల్ రాదా? :** అదే ఇప్పుడు ఏజెంట్ల ప్రశ్న. ఆన్‌లైన్ సిస్టమ్ ఉంటే పర్సనల్ విజిట్ ఎందుకు? పర్సనల్ విజిట్ తప్పనిసరి అయితే ఆన్‌లైన్ సిస్టమ్ ఎందుకు?

**జూనియర్ స్టాఫ్ కూడా 'అమ్మ' సొంత పనులకా? :** కిందిస్థాయి ఉద్యోగులను కూడా అధికారిక డ్యూటీలకు కాకుండా వ్యక్తిగత పనులకు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరిని? ఏ పనికి? ఎన్ని సార్లు? డ్యూటీ టైమ్‌లోనా? పోర్టు వెహికల్స్ ఉపయోగించారా? దీనికి సమాధానం చెప్పేది--- అటెండెన్స్ రికార్డు, డ్యూటీ రోస్టర్, వెహికల్ లాగ్ బుక్, గేట్ ఎంట్రీ, సీసీటీవీ ఫుటేజ్. రికార్డులు ఓపెన్ చేస్తే నిజం బయటపడుతుంది.

**'గ్రీన్ ఎనర్జీ'... అసలు కథేంటి? :** కమర్షియల్‌లో ఇప్పుడు మరో పేరు బలంగా వినిపిస్తోంది, 'గ్రీన్ ఎనర్జీ' గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన అసలు వ్యవహారం ఏమిటి? ఏ కంపెనీ? ఏ ప్రాజెక్ట్? ఎవరు ప్రపోజ్ చేశారు? ఎవరు రికమెండ్ చేశారు? ఎవరు అప్రూవ్ చేశారు? కమర్షియల్ డిపార్ట్‌మెంట్ పాత్ర ఎంత? ఏదైనా ప్రత్యేక ప్రయోజనం కల్పించారా? ఈ ఫైల్ బయటకు వస్తే 'గ్రీన్ ఎనర్జీ' వెనుక గ్రీన్ సిగ్నల్ ఎవరిదో తెలుస్తుంది.

**ఏజెంట్లపై ప్రెజర్ ఎందుకు? :** షిప్పింగ్ ఏజెంట్లు బహిరంగంగా మాట్లాడటానికి ఎందుకు భయపడుతున్నారు? ఈరోజు మాట్లాడితే రేపు వచ్చే వెసల్‌కు ఇబ్బంది వస్తుందన్న భయమా? బెర్త్ ఆలస్యమవుతుందా? అప్రూవల్ ఆగుతుందా? యాంకరేజ్‌కు పంపిస్తారన్న భయమా? అందుకే ఏజెంట్ల నుంచి కాన్ఫిడెన్షియల్ స్టేట్‌మెంట్స్ తీసుకుంటే అసలు విషయం బయటపడే అవకాశం ఉంది.

**విజిలెన్స్ ఉందా... ఉన్నా ఉపయోగం లేదా? :** పోర్టులో విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఉంది. కానీ--- ఫోన్ చేస్తే స్పందన ఉందా? మెయిల్ చేస్తే రిప్లై వస్తుందా? కంప్లైంట్ ఇస్తే అక్నాలెడ్జ్‌మెంట్ వస్తుందా? కంప్లైంట్‌పై యాక్షన్ తీసు కుంటున్నారా? లేక విజిలెన్స్ పేరు బోర్డుకే పరిమితమైందా? విజిలెన్స్ ఫోన్, మెయిల్ రెండూ పనిచేయడం లేదన్న ఆరోపణలపై పోర్టు యాజమాన్యం వెంటనే స్పందించాలి.

**గతంలో సీబీఐ రైడ్ జరిగినా మార్పు లేదా? :** 'అమ్మ'పై గతంలో సీబీఐ రైడ్ జరిగిందన్న ప్రచారం కూడా పోర్టు వర్గాల్లో వినిపిస్తోంది. ఇది నిజమా? నిజమైతే- ఏ కేసు? ఏ సంవత్సరం? ఏ ఆరోపణ? ఏం స్వాధీనం చేసుకున్నారు? కేసు పరిస్థితి ఏమిటి? డిపార్ట్‌మెంటల్ యాక్షన్ జరిగిందా? తిరిగి కీలకమైన కమర్షియల్ పోస్టింగ్ ఎలా వచ్చింది? సీబీఐ రైడ్ జరిగిందన్న సమాచారం నిజమైతే పూర్తి రికార్డు ప్రజల ముందుకు రావాలి.

**అసలు నిజం తేలాలంటే ఈ రికార్డులు చాలు :** బెర్తింగ్ ప్రోగ్రామ్, వెసల్ అరైవల్ రికార్డు, బెర్త్ అలాట్‌మెంట్ వివరాలు ,వెసల్ పర్ఫార్మెన్స్ రిపోర్టులు , కార్గో హ్యాండ్లింగ్ రికార్డులు , యాంకరేజ్ షిఫ్టింగ్ ఆర్డర్లు, ఏజెంట్ కమ్యూనికేషన్ , ఫైల్ మూవ్‌మెంట్, అప్రూవల్ టైమింగ్స్ , విజిటర్ రిజిస్టర్, సీసీటీవీ ఫుటేజ్, విజిలెన్స్ కంప్లైంట్ రిజిస్టర్, ఇవి ఓపెన్ చేస్తే- ఎవరు నిజం చెబుతున్నారు? ఎవరు అబద్ధం చెబుతున్నారు? ఎవరి వెనుక ఎవరు ఉన్నారు? అన్నది బయటపడుతుంది.

**చివరికి ఒకటే ప్రశ్న... :** కమర్షియల్ డిపార్ట్‌మెంట్‌లో రూల్స్ నడుస్తున్నాయా? లేక 'అమ్మ' రూల్ నడుస్తోందా? బెర్త్‌కు రేటు ఉందా? యాంకరేజ్‌ను బెదిరింపుగా వాడుతున్నారా? ఏజెంట్ల నుంచి వసూళ్లు జరుగుతున్నాయా? పైవారి పేర్లు ఎందుకు వినిపిస్తున్నాయి? సీనియర్ అధికారులకు అసలు విషయం తెలుసా? విజిలెన్స్ ఎందుకు స్పందించడం లేదు? ఈ ప్రశ్నలకు పోర్టు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిందే.

**ఎపిసోడ్--3లో...**

'అమ్మ' వెనుక ఉన్నది ఎవరు? బెర్త్ నుంచి యాంకరేజ్‌కు వెళ్లిన వెసల్స్ కథేంటి? ఏజెంట్ల వద్ద ఉన్న ఆధారాలేంటి? 'గ్రీన్ ఎనర్జీ' ఫైల్‌లో ఎవరి సంతకాలు? పైవారి వాటా ఆరోపణ ఎక్కడికి చేరుతుంది? విజిలెన్స్ రికార్డులు ఏం చెబుతున్నాయి? అమ్మ గారి మరిన్ని బాగోతాలు పెన్ పవర్ పాఠకులకోసం ... వచ్చే సంచికలో ..

# ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

వెంటనే నిధులను విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విడతలో భాగంగా అర్హులైన సుమారు 3.29 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13,000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు, గతంలో సాంకేతిక కారణాలు, ఇతర మార్పుల వల్ల డబ్బులు అందని వారికి కూడా ఈ విడతలో నిధులు అందించనున్నారు.

అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను సిద్ధం చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఈ ఫైల్ సీఎంవో వద్ద తుది ఆమోదం కోసం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి లభించిన వెంటనే, ఒకటి రెండు వారాల్లో లేదా వచ్చే వారంలోనే నిధులు జమ అయ్యే

అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయ్యిందా లేదా, ఈ-కేవైసీ పూర్తయిందా అనే వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థి, తల్లి ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వంటివి సరిగ్గా ఉంటే నిధులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో జమ అవుతాయని వారు స్పష్టం చేశారు.

# 3డీ ప్రింటింగ్ తో పేదల ఇళ్లు..

## చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు

- మొదటి పేజీ తరువాయి

శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు.

### దేశానికే ఆదర్శం 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ

ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు టెక్నాలజీ గురించి వివరించారు. ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

### 9 లక్షల ఇళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోపే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

### షైనింగ్ ఆంధ్రాగా ఏపీ: శివరాజ్‌సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక "షైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రా"గా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. వేదికపై లక్ష్మీ అనే మహిళకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జైరాం.. మీరింత తొందరపడతారని

# నేను అనుకోలేదు

- మొదటి పేజీ తరువాయి

నేను అనుకోలేదు. అక్కడ ఉన్నది టీడీపీ, జనసేన కార్యకర్తలు. తమ నాయకులైన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లతో మాట్లాడాలని వారు ఉత్సాహం చూపారు. కార్యక్రమం తర్వాత బయటకు వచ్చి మాట్లాడతారని గౌరవ ముఖ్యమంత్రి వారికి చెప్పారు. అక్కడ జరిగింది అంతే" అని ఆమె తన పోస్టులో ఘాటుగా బదులిచ్చారు. ఓ చిన్న విషయాన్ని వక్రీకరించి తప్పుడు ప్రచారం చేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.

### అసలేం జరిగిందంటే..

ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా, సభకు హాజరైన కొందరు యువకులు తమ నాయకులను చూడాలనే ఉత్సాహంతో కేకలు వేశారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కలుగజేసుకుని, కార్యక్రమం ముగిశాక నాయకులు అందరితో మాట్లాడతారని చెప్పి వారిని శాంతపరిచారు.

అయితే, ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సులేమాన్ ఖాన్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, 'మొదట ఉద్యోగాలు ఇవ్వండి' అంటూ సభలోని వారు నినాదాలు చేశారని తప్పుడు సమాచారాన్ని జతచేశారు. ఈ పోస్టును జైరాం రమేశ్ రీపోస్ట్ చేస్తూ, "ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందో ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ప్రజలను నిశ్శబ్దంగా మార్చాల్సి వచ్చింది" అని వ్యాఖ్యానించారు. జైరాం రమేశ్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎవరో పెట్టిన తప్పుడు పోస్టు ఆధారంగా వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. సభలో కనిపించింది ప్రజాగ్రహం కాదని, తమ నాయకుల పట్ల ప్రజలు, కార్యకర్తలు చూపిన ఉత్సాహం అని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనతో ఏపీలోని ఓ కార్యక్రమం చుట్టూ జాతీయ స్థాయిలో సోషల్ మీడియా వేదికగా రాజకీయ మాటల యుద్ధం రాజుకుంది.

# విమానాన్ని కూల్చేయాలనుకున్నా: ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ యత్నం కేసులో నిందితుడైన కోపైలట్ హమామ్ అల్-హమామీ విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. ఉద్దేశపూర్వకంగానే విమానాన్ని కూల్చివేయాలని ప్రయత్నించానని అంగీకరించాడు. చావంటే తనకు ఏమాత్రం భయం లేదని దర్యాప్తు అధికారులతో స్పష్టం చేశాడు. ఇజ్రాయెల్‌కు వెళ్తున్న ఎఫ్ జెడ్ 1073 విమానంలో పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి, ఆ తర్వాత తన పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు హమామ్ ఒప్పుకున్నాడు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి కెప్టెన్ దృష్టి మరల్చి, విమానంలోని గొడ్డలితో దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దర్యాప్తు బృందాలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. హమామ్ యూఏఈలో జన్మించాడు. అతడి తండ్రి ఒమన్‌కు, తల్లి సిరియాకు చెందినవారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతను ఒమన్, సిరియా, మొరాకోలలో నివసించాడు. సిరియాలో ఎక్కువ కాలం నివసించినందున, అక్కడి సుదీర్ఘ అంతర్యుద్ధం సమయంలో అతను ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై (రాడికలైజ్) ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అతని సోషల్ మీడియా ఖాతాల్లో వేలకొద్దీ ఉగ్రవాద సంబంధిత పోస్టులు, సందేశాలను అధికారులు గుర్తించారు. అయితే, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న విషయాన్ని మాత్రం అతను ఇంకా వెల్లడించలేదు. కేసులో విచారణ కొనసాగుతోంది.

# ఎంపీపీ మోడల్ స్కూల్ తాగునీటి సమస్యకు పరిష్కారం

**జి.మాడుగుల. పెన్ పవర్.అక్టోబర్ 4)**జి.మాడుగుల మండల కేంద్రంలోని గాంధీనగర్ ఎంపీపీ మోడల్ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కొన్నేళ్లుగా తాగునీటి ఇబ్బందులతో విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో సమస్య పరిష్కారం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పనులను ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. మత్స్యరాజు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వంతెనలేక గిరి ప్రజల రేషన్ కష్టాలు




- **బాదిపుట్టు, మెట్టబాదిపుట్టు, కొసంగూడ గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు**
- **సుమారుగా 150 రేషన్ లబ్ధిదారులు కిలోమీటర్ల దూరం వెళ్తితే తప్ప రేషన్ దొరకని పరిస్థితి.**
- **వర్షాకాలంలో మాలగుమ్మి గెడ్డ దాటలేక సుమారు 10 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిందే.**
- **కూటమి ప్రభుత్వం, గిరిజన సహకార సంస్థ అధికారులు స్పందించి బాదిపుట్టులో డీఆర్ డిపో ఏర్పాటు చేయాలి.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 04.** మండలంలో గల బంగారుమెట్ట పంచాయతీ బాదిపుట్టు, మెట్టబాదిపుట్టు, కొసంగూడ గిరిజన గ్రామాల ప్రజలు డిఆర్ డిపో మాలగుమ్మి వెళ్లి బియ్యం, నిత్య అవసరాల తీసుకొనుటకు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. వివరాల ఇలా ఉన్నాయి.. మూడు గ్రామాల ప్రజలు గత రెండు ఏళ్లుగా డిపోకు వెళ్లి రేషన్ బియ్యం తీసుకొని రావాలంటే కష్టాలు పడవలసిందే. సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో గల మాలగుమ్మి డిపోలో వెళ్లి పారెగెడ్డలో తల మీద బియ్యం మోసుకొని గెడ్డ దాటి రాకపోకలు సాగించే దుస్థితి నెలకొందని ఆయా గ్రామాల రేషన్ లబ్ధిదారులు పి అప్పారావు, పి చిన్నయ్య, రామన్న, సింగ్రన్న, భీమన్న, పి విష్ణుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఇంటి వద్దకే బియ్యం అందేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నుండి బియ్యం తీసుకోవాలంటే కష్టాలు తప్పడం లేదని వారు అన్నారు. మూడు గ్రామాల్లో సుమారు 150 రేషన్ కార్డులు కలిగి ఉన్నప్పటికీ కాలినడకన మాలగుమ్మికి చేరుకుని ఇరువైపులు ఎనిమిది కిలోమీటర్ల వరకు వస్తేనే గాని బియ్యం దొరకని పరిస్థితి నెలకొందని వారు అన్నారు. అదే వర్షాకాలంలో అయితే మాలగుమ్మిలో పారెగెడ్డ వరద ఉధృతికి చుట్టూరా 10 కిలోమీటర్ల దూరం తిరిగితే గాని రేషన్ బియ్యం అందని పరిస్థితి నెలకొందని వారు పేర్కొంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకు బియ్యం తీసుకొని వచ్చి ఇచ్చేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో చేసేది లేక మూడు గ్రామాల గిరిజన ప్రజలకు బియ్యం కష్టాలు తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాలగుమ్మి గెడ్డలో వంతెన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రేషన్ లబ్ధిదారులు కష్టాలు గుర్తించి సంబంధించిన అధికారులు మూడు గ్రామాల గిరిజన ప్రజలకు మెట్టబాదిపుట్టు లేదా బాదిపుట్టులో డిఆర్ డిపో ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో ఏం జరుగుతుంది...?

- **ఒకరికొక్కరు యమునా తీరే...?**
- **రగులుతున్న అంతర్గత విబేధాలు...?**




**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 04:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో అసలు ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కాని పరిస్థితి...? ఉన్నత స్థాయి అధికారి మొదలు కొని క్రింద స్థాయి వరకు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా అంతర్గత విభేదాలకు కేంద్ర బిందువుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రనడంలో ఏ మాత్రం సందేహమే లేదు...? మరో విశేషమేమంటే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో క్రింద స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులో ఎవరికి వారే హీరోలు అనట్లు వ్యహరిస్తూ వైద్య మరియు ఆరోగ్య శాఖ పరువు ప్రతిష్టలు విధినా ఈడుస్తున్న పరిస్థితి ప్రస్తుతం నెలకొంది...? దీన్ని కట్టడి చేయాల్సిన ప్రస్తుతం ఉన్నత స్థాయి అధికారి కూడా మౌనం వహిస్తున్నరంటే ఏమనుకోవాలో ఆలోచించాలి...? లేక ఆ అధికారికి రాజకీయ నాయకులు నుండి ఏమైనా ఒత్తిడి తెస్తున్నారా...? లేదా కార్యాలయ సిబ్బంది కొంతమంది అటాడిస్తున్నారా...?వాస్తవానికి ఉన్నత స్థాయి అధికారి కి మంచి పేరు ఉన్నప్పటికీ.. ఎందుకు ఈ రచ్చ కు తెర లేపలేకపోతున్నారనేది... ప్రశ్న...? వైద్య మరియు ఆరోగ్య శాఖ లో డబ్బులు లేనిదే ఏ పని చేయలేరు అనేది జగమెరిగిన సత్యం...? ఈ రచ్చ కు అదే దారి తీస్తుంది అనేది కొంతమంది వ్యక్తులు చెప్పుకొంటున్నారు. ఇదే నిజమని అనుకొంటే ఇటీవల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఎవరికి దొరికింది వారు పని బట్టి తీసుకొంటూ పంపకాల్లో తేడా రావడంతోనే ఈ రచ్చ చినికి చినికి గాలి వాన అయినట్లు ఇప్పుడిపుడే కొని విషయాలు బయట పడుతూ వస్తుంది..? గడిచిన కొద్ది రోజులుగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో పెద్ద రచ్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా పక్క సమాచారం...?

అంతే కాదు ఓ ఉద్యోగి అయితే ఎటువంటి సెలవులు పెట్టకుండా విధులకు గైర్హాజరు అయి ఏకంగా విదేశాలకు ఉద్యోగం రిత్యా వెళ్లి దాదాపు 4నెలల ఉద్యోగం చేసి నచ్చకా తిరిగి వచ్చి ఓ వైద్యాధికారి సహాయంతో వారికి సంబంధించి జీతభత్యాలు చేయిస్తున్న అధికారి తో చేతులు కలిపి ఎవరికి తెలియకుండా అదే స్తానంలో ఉద్యోగానికి చేరేలా తగు జాగ్రత్తలు తీసుకోని అదే స్తానంలో ఉద్యోగాశీ వేసారురనే ఆరోపణలు బలంగా వినిపిస్తూనా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నారంటే ఎంత లాబింగ్ జరిగిందో అర్థం అవుతుంది. కాగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏం జరుగుతుందో...?అనే ప్రశ్నలకు అనేక ఆధారాలు ఒక్కొకటి బయట పడుతుండటం పలు అనుమానాలకు తవ్విస్తుంది. అనడంలో ఎటువంటి సందేహమే లేదని చెప్పక తప్పదు.

కాగా అది కాస్త బయటికి పొక్కితే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తో పాటు క్రింద స్థాయి లో పని చేస్తున్న అందరి పరువు ప్రతిష్టలు బజారుకి ఈడ్చినట్లు అవుతుందని మిలి మీసాలు లెక్కిస్తూ జాగ్రతలు తీసుకున్నట్లు తెలిసింది...? అలాగే ఇదే సమయంలో ఓ పార్టీకి చెందిన రాజకీయ నేత కూడా చాలా సీరియస్ గా తీసుకునట్లు తెలిసింది...? కాగా మధ్యవర్తితో మంతనాలు చేస్తూ సమస్య జెటిలం కాకుండా చూడాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది...? కాగా మధ్యవర్తితో మంతనాలు సత్ఫలితాలు ఇస్తుందో లేదో వేచిఉండాల్సి ఉంది...? కాగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ లో జరుగుతున్న ప్రతి తంతు ను పెన్ పవర్ నిజాన్ని నిర్భయంగా బాహ్యప్రపంచానికి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది అనడంలో ఎటువంటి సందేహమే లేదని చెప్పక తప్పదు.

# మహానగరంలో "మలేరియా మహా మాయ" - సీజనల్ ఉద్యోగాల పేరిట లక్షల వసూళ్లు










**బయాలజిస్ట్ కార్యాలయం కలెక్షన్ సెంటర్ గా మార్పు? - కమిషనర్ విచారణకు డిమాండ్**

**విశాఖ తూర్పు, పెన్ పవర్, అక్టోబర్ 4:**దోమ కుట్టినప్పుడు కనిపించదు గానీ దాని మంట మరణం వరకు తీసుకెళ్తుంది. అలాగే జీవీఎంసీలో మలేరియా విభాగంలో జరుగుతున్న అవినీతి మాయ కూడా బయటకు కనిపించకుండా లక్షల్లో జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "బయాలజిస్ట్ కార్యాలయం" అవినీతికి అడ్డాగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నాలుగు నెలల ఉద్యోగానికి ప్రజాప్రతినిధుల సిఫార్సు:**

కార్పొరేషన్ కౌన్సిల్ ఉన్నప్పుడు కార్పొరేటర్లు సిఫార్సు చేసేవారు. కౌన్సిల్ గడువు ముగిశాక గతంలో ఆరు నెలలు ఉన్న సీజనల్ ఉద్యోగాల గడువును 2026కు నాలుగు నెలలకు కుదించారు. ఈ నాలుగు నెలల తాత్కాలిక ఉద్యోగాలకే పార్లమెంట్, శాసనసభ్యుల సిఫార్సులు తీసుకోవడం, మరికొందరిని స్వయంగా నియమించడం జరుగుతోందని సమాచారం.

**పర్మినెంట్ చేస్తామంటూ భారీ వసూళ్లు:**

ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న సీజనల్ సిబ్బందిని త్వరలో కాంట్రాక్టు పద్ధతిలోకి, ఆ తర్వాత పర్మినెంట్ చేస్తామని నమ్మబలికి వారి వద్ద నుండి భారీ మొత్తంలో డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగ భద్రత ఉంటుందనే ఆశతో కొందరు లంచాలు ఇచ్చేందుకు వెనుకాడటం లేదు. దీనికి బయాలజిస్ట్ కార్యాలయమే సాక్ష్యమని చెబుతున్నారు.ప్రతి ఏటా ఇదే తంతు కొనసాగుతూ క్రమబద్ధీకరిస్తారనే నమ్మకంతో సిబ్బంది వేలల్లో, లక్షల్లో ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై పెన్ పవర్ ప్రతినిధి బయాలజిస్ట్ ను ప్రశ్నించగా ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడం, ఖండించకపోవడం మౌనం అంగీకారమేనా ! అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

**పార్టీ కార్యాలయాల్లో హాజరు:**

వీధుల్లో విధులు చేయాల్సిన సిబ్బంది, వార్డు టీడీపీ పార్టీ కార్యాలయాల్లో ప్రతిరోజూ హాజరు కావాలని, వారి పర్యవేక్షణలోనే పని చేయాలని కొందరు నేతలు ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

**ప్రజల డిమాండ్:**

2026కు ఎంతమంది సీజనల్ సిబ్బందిని నియమించారు? సిఫార్సు చేసింది ఎవరు? ఏ ప్రాతిపదికన నియమించారు? కొందరు హాజరుకే పరిమితమై విధులకు రాకపోవడం, వారికి బదులు వేరే వ్యక్తులను పెట్టి పని చేయించడం అధికారులకు తెలిసే జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జీవీఎంసీ కమిషనర్ వెంటనే స్పందించి పూర్తి విచారణ జరిపి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు."అయ్యగారు మరికొద్ది నెలలో రిటైర్ అవుతారు అయిన కాడికి దోచుకుంటున్నారు"అధికారులు వీరిపై దృష్టి సారించండి"

# సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స




**జియ్యమవలస అక్టోబర్ 04 పెన్ పవర్.**జియ్యమవలసలో శ్రీ సత్య సాయి భజన మండలి సదా సాయి సేవ,మండల కన్వీనర్ కోలక నాగరాజ్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి ప్రశాంతి మందిరం వద్ద ఆదివారం నాడు శంకర్ ఫౌండేషన్ వైజాగ్ వైద్యాధికారి గంగాధర్,వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ మేరకు కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ, ఈ ఉచిత శిబిరానికి దాదాపు 80 మంది రోగులు హాజరయ్యారని వారిలో 50 మందికు శాస్త్రి చికిత్స నిమిత్తం ఎంపిక చేసి సంకర్ పౌండేషన్ బస్సు ద్వారా కంటి ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అంతేకాక చికిత్స నిమిత్తం వచ్చిన రోగులకు అలాగే సహాయకులకు సిబ్బందికు శ్రీ సత్య సాయి సేవా సంస్థ,అన్న ప్రసాదం వితరణ భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు బాలవికాస్ గురువు డి. చిన్నం నాయుడు,ఏ. వెంకట్ నాయుడు,యు. భాను,కే. కరుణాకర్,కే. అరుణ భక్తులు పాల్గొన్నారు.

# ఈతగొప్పు గ్రామంనికి వెలుగు నింపిన ఎంపీ గుమ్మా తనుజారాణి

**అరుకు ఎంపీ గారి చొరవతో ఈతగొప్పు గ్రామంలో లో వోల్టేజి విద్యుత్ సమస్య పరిష్కారం.**



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 4 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం గూడ గ్రామ పంచాయతీ ఈతగొప్పు గ్రామంలో ఏళ్ల తరబడి లో ఓల్టేజ్ విద్యుత్. సమస్య ఉండటంతో అధికారులతో అరుకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజ రాణి మాట్లాడి కొత్త మినీ డీపీని మంజూరు చేయడంతో ఈతగొప్పు గ్రామంలో విధ్యుత్ పనులు సరవేగముగా. జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో గూడ పంచాయతీ వైసీపీ అధ్యక్షులు కొండకించంగి కోటిబాబు అల్లూరి జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఒంటూబు శామ్యూల్ నాయకులు గడుతురి మత్యరాజు తుడుము నాగేశ్వరావు మత్యలింగం బాబురావు విజయ్ కుమార్ సోమేశ్ గ్రామస్తులు పాల్గొని ఎంపీ కృతజ్ఞతలు తెలియజేసారు

## వరుణ జపాలు, హోమాది పూజలకు పోస్టర్ ఆవిష్కరణ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 04 :** రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉం డాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ దేవుని కటాక్షం కోరుతూ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ 6వ తేదీన ఉదయం వరుణ జపాలు, హోమాది పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మానికి సంబంధించిన పోస్టర్‌ను శాసన సభ్యు లు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆవిష్కరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రజల శ్రేయస్సు, రాష్ట్రంలో స మృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి కే. శోభారాణి, ధర్మక ర్తల మండలి చైర్మన్ కే. నాగరాజు, ఏఈ కే.ఎ స్.ఎన్. మూర్తి, ప్రధాన అర్చకులు కే. శ్రీనివాస్ శర్మ, వేద పండితులు వి. హనుమాన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి...!

**వాహనచోదకులకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరిక**



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 4 :** వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ అన్నారు. ఆదివారం కాకరపాడు జంక్షన్ లో వాహన తరిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ వర్మ వాహనచోదకులకు ఉద్దేశించి మాట్లాడుతూ... తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని లేనియెడల జరిమానా విధించడం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం లో ప్రజా సమావేశాలు నిరసనలు ధర్నాలు ప్రదర్శనలపై జిల్లా కలెక్టర్ ఆంక్షలు ఖండించండి

**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ధర్మాన పడాల్ '**




**పాడేరు పెన్ పవర్:అక్టోబర్ 04:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ప్రజా సమావేశాలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించేందుకు వీఆర్ ఫంక్షన్ హాల్ ఎదుట తాత్కాలిక నిర్దేశిత స్థలాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ నిశాంతి టి., ఐఏఎస్ ఉత్తర్వులను ఆదివాసీ గిరిజన సంఘం నేతలు తీవ్రంగా ఖండించారు ఆదివారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఎస్ ధర్మన్న పడాల్ మీడియాతో మాట్లాడుతూ... ఐటీడీఏ ముందు ధర్నాలు, సమావేశాలు నిర్వహించడానికి వీల్లేదని, ఆ ప్రదేశం బదులు వీఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలోనే నిర్వహించాలని జారీ చేసిన ఆదేశాలు ఆదివాసీల ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేయడమేనని ఆదివాసీలు తమ సమస్యల పరిష్కారానికై ఐటీడీఏ ముందు సమావేశాలు నిర్వహించడం సహజ హక్కుని దీన్ని నిరోధించడం ఆదివాసీల స్వరాన్నిఅణచివేయడమేని జిల్లా ప్రజలు, వివిధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు శాంతియుతంగా తమ డిమాండ్లు వినిపించేందుకు ఎక్కడైనా సమావేశాలు నిర్వహించే హక్కు ఉందని కలెక్టర్ ఉత్తర్వులు ఈ హక్కును కుదించి, నిర్దేశిత స్థలానికి పరిమితం చేయడం అన్యాయమని ఐటీడీఏ ముందు ధర్నాలను పూర్తిగా నిషేధించడం అంగీకారయోగ్యం కాదని పాడేరు పట్టణంలో రోడ్డు ను వెంటనే విస్తరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార యంత్రాంగాన్ని, పోలీసు శాఖ ఆదివాసీల ప్రజాస్వామ్య హక్కులను గౌరవించి, ఐటీడీఏ ముందు ధర్నాలు, సమావేశాలు నిర్వహించే అవకాశాన్ని కొనసాగించాలి. జిల్లా కలెక్టర్ చర్య తో శాశ్వత నిషేధంగా మార్చకూడదని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలని, ఆదివాసీల సమస్యలను వినేందుకు స్వేచ్ఛను కల్పించాలని . ఆదివాసీలు శాంతియుతంగా, క్రమశిక్షణతో తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# కూరగాయలతో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం




**కురుపాం అక్టోబర్ 04 పెన్ పవర్.**కురుపాంలో రావాడ రోడ్ కూడలి వద్ద ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గెంబలి ప్రదీప్ కుమార్ సారథ్యంలో నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రంగోలి కార్యక్రమంలో భాగంగా భారతదేశ చిత్రపటంలో మోదీ చిత్రాన్ని దురుబిలి గ్రామానికి చెందిన చిత్రకారుడు గౌతమ్ కూరగాయలతో చిత్రించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకుఆయన మాట్లాడుతూ, సేవ సంకల్ప అభియాన్ దేశవ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంగా 2040నాటికి భారతదేశం విశ్వ గురువుగా ఉండాలనే సంకల్పంతో మోదీ పనిచేస్తున్నారు అని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. కళాకారులను ప్రోత్సహించేందుకే రంగోలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగోలి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కురుపాం బిజెపి క్యాడర్ ను అభినందించారు. భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నడుకూరు దూళికేశ్వరరావు, గౌడు బాలంకి, అద్దేపల్లి నిర్మల వివిధ మోర్చా అధ్యక్షులు, మన్యం జిల్లా ఉపాధ్యక్షులు బోటు అనిల్ కుమార్, బరాటం కిరణ్ కుమార్, ఎంజెపి స్కూల్ చైర్మన్ మణి భూషణ్ రావు, కందుల విద్యాసాగర్, పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి కాంగ్రెస్ సై.



- పార్టీ సంస్థాగత బలోపేతంపై విస్తృత చర్చ.
- ఎన్నికల కోసం ప్రత్యేక పోర్టల్ ప్రారంభం.
- కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి దిశా నిర్దేశం
- సమావేశంలో పాల్గొన్న పార్వతీపురం మన్యం డిసిసి వంగల దాలి నాయుడు

**పార్వతీపురం అక్టోబర్ 04 పెన్ పవర్.** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్లో ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఏపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి పి.వి.మోహన్, ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ గణేష్ కుమార్ యాదవ్, ఏఐసీసీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ పాలక్ వర్మ, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.డి.శీలం, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నట్లు పార్వతీపురం మన్యం డిసిసి వంగల దాలి నాయుడు ఆదివారం తెలిపారు. సమావేశంలో రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయడం, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడం వంటి అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఇటీవల జరిగిన ఏపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ తరపున నిరంతర పోరాటాలు నిర్వహించడం, ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహించడం వంటి అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థానిక ఎన్నికలకు సంబంధించి ఓ ప్రత్యేక పోర్టల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా డీసీసీ వంగల దాలి నాయుడు మాట్లాడుతూ, పార్టీ పెద్దల ఆదేశానుసారం వచ్చేస్థానికి ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో పార్టీ ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఇప్పటికే జిల్లా పార్టీ శ్రేణులకు శిక్షణ సైతం ఇచ్చినట్లు తెలిపారు. గతంలో పార్టీలో పనిచేసిన సీనియర్లకు, మహిళలకు, యువతకు, రిటైర్డ్ అధికారులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారి బలాబలాలు చూసుకొని వారికి కూడా పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం ఇవ్వటం దాలినాయుడు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో

# రహదారులు లేక గెడ్డలను దాటి వెళ్లలేక అష్టకష్టాలు పడుతున్నాం... ఆదుకోండి మహాప్రభో...!



యా, చీడిపాలెం పంచాయతీ ప్రజలు తహసిల్దార్ కు మొర...



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 4:** దశాబ్దాల కాలంగా మారుమూల నున్న యూ.చీడిపాలెం పంచాయితీల్లో సుమారు 20గిరిజన గ్రామాల ప్రజలకు కనీస సౌకర్యాలైన రోడ్లు, వంతెనలు లేక గెడ్డలు వాగులు దాటి వెళ్లలేక నిత్యం నిత్యవసర సరుకులతో పాటు ఏ చిన్న కష్టమొచ్చినా అష్టకష్టాలు పడుతున్నామని ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ భాదలు పట్టించుకొనే వారే లేరంటూ తహసిల్దార్ ప్రసాదరావు కు మొర పెట్టారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో నష్టపోయి కొట్టుకుపోయిన రోడ్లు, కాలువల పరిస్థితిపై స్థానిక మాజీసర్పంచ్ దడాల రమేష్ కొయ్యూరు తహసిల్దార్ కు స్వయంగా తమ పంచాయితీల్లో తుఫాన్ కు నష్టపోయిన రోడ్లు, కొట్టుకుపోయిన గెడ్డలల్లో తూరలు పరిస్థితి పరిశీలించంటూ వినతి పత్రం సమర్పించి తమ గ్రామాలను పర్యటించాలని మాజీసర్పంచ్ కోరారు. దీంతో స్పందించిన తహసిల్దార్ ప్రసాదరావు ఆదివారమైనప్పటికీ యూ. చీడిపాలెం, పాలకజీడి గ్రామాలను ఆయన సందర్శించారు ఇక్కడ తుఫాన్ ప్రభావంతో కొట్టుకుపోయిన గెడ్డలపై తురల పరిస్థితి, నడిచివెళ్ళే పరిస్థితి లేని రహదార్లు ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక్కడ కనీసం నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్నా, ఏదైనా వైద్యం పొందాలన్నా గిరిజనుల పడే ఇబ్బందిపై ఆయన ఆచర్యం వ్యక్తం చేశారు. అనంతరం ఇక్కడ ప్రజల జీవిన విధానం పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తహసిల్దార్ కు స్వయంగా మొర పెడుతూ కనీస సౌకర్యాల్లోని తమ బాధలను వివరించుకున్నారు. సర్పంచ్ రమేష్ విజ్ఞప్తి తో స్వయంగా గ్రామాలను పర్యటించానని తమ సమస్యల పరిష్కారమై జిల్లా కలెక్టర్ కు తమ నివేదిక తెలియజేస్తానని తహసిల్దార్ ప్రసాదరావు తెలిపారు. అలాగే పొంగి ప్రవహించే గెడ్డలు, వాగులు పై తక్షణమే వంతెనలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమ నివేదికలో కలెక్టర్ కు నివేదించనున్నట్టు ఆయన మాజీసర్పంచ్ దడాల రమేష్ కు, గ్రామస్తులకు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో కొట్టుకు పోయిన పలకజీడి రేవులకోట మధ్య గెడ్డ, సమీప గ్రామాల్లో కొట్టుకుపోయి దాటి వెళ్లలేక గర్భిణీలు బాలింతలు సైతం పడే ఇబ్బందిపై నివేదిస్తానని ఆయా గ్రామాలను సందర్శించిన తహసిల్దార్ ప్రసాదరావు తెలియజేశారు.

## రామరాజు పాలెం పాఠశాలకు "వాటర్ ఫిల్టర్ "వితరణ...!



సేవ దృకృథం చూపుతున్న అల్లూరి సేవా సంఘం ప్రతినిధులు

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 4 :** మండలంలోని పెదమాకరం పంచాయతీ రామరాజుపాలెం మండల పరిషత్ స్కూల్ కు వాటర్ ఫిల్టర్ అందించిన అల్లూరి సేవా సంఘం ప్రతినిధులు. ఆదివారం అల్లూరి సేవా సంఘం ప్రతినిధులు సిగ్గే హేమంత్ మాస్టారు, కోలే లక్ష్మణరావు మాస్టారు వాటర్ ఫిల్టర్ పిల్లలకి సేవా దృకృథంతో స్థానిక టిడిపి నాయకులు లోతా భీమరాజు స్థానిక విద్య కమిటీ చైర్మన్ పాంగిరాజు వైస్ చైర్మన్ గడుతురు లక్ష్మి స్థానిక పెద్దలు నూకరాజు గారు మరియు స్కూలు ప్రధానోపాధ్యాయులు భరత్ మాస్టర్ కి వాటర్ ఫిల్టర్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గ్రామస్తులు గ్రామ పెద్దలు అల్లూరి సేవా సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరాగాంధీనగర్ పేదలకు పట్టాలు,రిజిస్ట్రేషన్లు వెంటనే చేయాలి

- సీపీఎం పాదయాత్రలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి. కుమార్ డిమాండ్



**విశాఖ తూర్పు,పెన్ పవర్,అక్టోబరు 4:** చినగదిలి మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఇందిరాగాంధీనగర్ కాలనీ పేదలకు 296, 388 జీఓ పట్టాల రిజిస్ట్రేషన్లు నిలిపివేయడాన్ని చేస్తున్నట్లు సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి. కుమార్ అన్నారు.
సోమవారం 13వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీనగర్ లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా ఇందిరానగర్, ఆదర్శనగర్, నేతాజీనగర్ కాలనీల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న పేదలకు గెడ్డ పేరుతో, ఫారెస్టు భూములని చూపి పట్టాలు ఇవ్వకుండా నిరాకరిస్తున్నారని విమర్శించారు. గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయకపోవడం పేదల పట్ల వివక్షేనన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి గెలిచాక తుంగలో తొక్కడం మోసమేనని, పట్టాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో చంద్రబాబు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జీవో నెం.30 ప్రకారం ఇళ్లు ఉన్నవారికి పట్టాలు, లెన్నివారికి నగరంలోనే 2 సెంట్ల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. టిడ్కో, జగనన్న పథకాల కింద డబ్బులు కట్టించుకుని ఇళ్లు ఇవ్వలేదని, 388 జీవో కింద లక్షలు కట్టించుకుని రిజిస్ట్రేషన్లు చేయలేదని కాలనీ సీనియర్ నాయకులు వి.తులసీరాం ఆవేదన వ్యక్తం చేశారు. వితంతు, వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లకు దరఖాస్తు అవకాశం కల్పించాలని ఐద్వా నాయకులు కె.కుమారి, వి.చిట్టిరాణి డిమాండ్ చేశారు. పరిష్కారం చేయకపోతే సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని జిల్లా కమిటీ సభ్యులు వి.నరేంద్రకుమార్ తెలిపారు.
పాదయాత్రలో జోన్ కమిటీ సభ్యులు పి.వెంకటరావు, డి.నాగరాజు, నాయకులు రాము, రమణ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న చింతపల్లిలో సిపిఐ సమితి సమావేశం...!

**అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిగా సత్యనారాయణ వెల్లడి**



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 4 :**ఈ నెల 9నచింతపల్లి లో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశానికి జిల్లాలో ఉన్న సమితి సభ్యులు అందరూ హాజరు కావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోట్టిక సత్యనారాయణ కోరారు.

# ఐదు మండలాల పార్టీ శ్రేణులకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం



**గుమ్మలక్ష్మీపురం అ1క్టోబర్ 04 పెన్ పవర్.**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కురుపాం నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఆదివారం నాడు నిర్వహించారు.గుమ్మలక్ష్మీపురంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి దాడి రత్నాకర్,నియోజకవర్గ పరిశీలకులు మాదారపు వెంకటేష్,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గుమ్మలక్ష్మీపురం, కురుపాం,జియ్యమ్మవలస,కొమరాడ, గరుగుబిల్లి మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,యూనిట్ ఇన్‌చార్జ్‌లు,నాయకులు,కార్యకర్తలతో వారు సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎన్నికల నేపథ్యంలో మండలాల వారీగా పార్టీ శ్రేణుల సమన్వయం,క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు,నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ఆయా మండలాల్లో ఉన్న సమస్యలను నాయకులు,కార్యకర్తల నుంచి తెలుసుకుని,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ,క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో సూచించారు.సమావేశంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో వైసీపీకి ఎదురుదెబ్బ. తెలుగుదేశం లో భారీ చేరికలు

- ఈ ప్రభుత్వంపై మాకు నమ్మకం ఉంది కూటమి ప్రభుత్వంలో చేరిన మాజీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు .



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 4.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం.
జంబు వలస, మజ్జి వలస నుంచి టిడిపిలో భారీ చేరికలు హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ జంబు వలస , మజ్జి వలస గ్రామాల నుంచి ఆదివారం పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో బూర్జ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. వీరికి తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గిరిజనుల పట్ల చూపుతున్న ప్రేమ, ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన వెచ్చిస్తున్న నిధులు ప్రత్యేకంగా గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపాలన ఆయన తపనను చూసి తామంతా తెలుగుదేశం పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు.
చేరిన వారిలో సాలేబు కొండా, మాజీ వార్డు సభ్యులు సాలేవు చంద్ర , మాజీ వార్డు సభ్యుడు సాలేవు కామరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరంగ సుబ్బారావు, సాలెబు సుబ్బారావు, పూజారి బుద్ధు, తలారి మదన్, పట్టాసి ప్రసాద్ , సిందికొండి అర్జున్, సాలేబు మల్లన్న, సాలేబు సుజాత తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పాంగి రవీంద్ర, జన్ని అప్పారావు, మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు, ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, జనసేన మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి కూడేలి నూకరాజు, అనంతగిరి మండలం మాజీ ప్రధాన కార్యదర్శి తడబారికి ఆనందరావు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు కొర్ర సంతోష్, యూనిట్ ఇన్చార్జి కొర్ర నర్సింగ్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తామర్ల సుబ్బారావు, పంచాయతీ అధ్యక్షుడు పాంగి దాసుబాబు, టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- నిర్లక్ష్యంగా ఆటో నడపడంతోనే ప్రమాదం.
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న స్థానిక ఎస్సై పి నాని.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 04.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం, ఏనుగురాయి పంచాయతీ, కొండపడ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జర్రెల గ్రామానికి చెందిన కిల్లో బొల్ దాస్ అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ముంచంగిపుట్టు సబ్-ఇన్స్పెక్టర్ పి. నాని తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. జర్రెల గ్రామానికి చెందిన కిల్లో బొల్ దాస్ మరియు అదే గ్రామానికి చెందిన నాయకం సురేష్ అను ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై పాడేరు వెళ్లి తిరుగు ప్రయాణమవుతుండగా, మార్గమధ్యంలో కొండపడ గ్రామం వద్ద తలబుతోట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నిందితుడు శోభా వెంకట రమణ తన ఆటోను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వీరి మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, కిల్లో బొల్ దాస్ ను మెరుగైన వైద్యం కోసం పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బోల్ దాస్ మృతి చెందారు. మృతుడి భార్య రత్న కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన నిందితుడు శోభా వెంకట రమణపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని, సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి. నాని తెలిపారు.

## పాలకుల నిరాదరణకు అద్దం పడుతున్న జంఝావతి ప్రాజెక్ట్.



కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పరిశీలనలో వెల్లడి

**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 04 పెన్ పవర్.**మన్యం జిల్లాలో గల వేలకొద్దీ రైతుల జీవనాడి ఆనాటి ముఖ్యమంత్రి,రైతుబంధు వైయస్ రాజశేఖర్ రెడ్డి సత్సంకల్పంతో.విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మితమైన సాగునీటి ప్రాజెక్టు రబ్బరు డ్యాం(జంఝావతి ప్రాజెక్టు)పూర్తిస్థాయి నిర్మాణానికి నోచుకోక,మన పాలకుల నిర్లక్ష్యానికివివక్షకు అద్దం పడుతోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు.ఈ మేరకు ఆదివారం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పై ప్రాజెక్ట్ ను సందర్శించి,జలాశయం వృథాగా పడిఉన్న తీరును పరిశీలన పిదప పై విధంగా స్పందించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అడ్డాకుల చిన్నారావు మాట్లాడుతూ.కురుపాం నియోజకవర్గంలో గల కొమరాడ మండలం రాజ్య లక్ష్మీపురం వద్ద కోట్ల కొద్ది రూపాయలు వెచ్చించి,వేలకొద్ది సాగు భూమికి సాగునీటిని అందించుతూ,రైతుల మోములో చిరునవ్వుతో పాటు,పెద్ద మొత్తంలో సాగు రైతులు జీవిస్తున్నఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు.నాటి ముఖ్యమంత్రివర్యులు రాజశేఖర్ రెడ్డి 2006 జనవరి 01 న తన చేతులు మీదుగా జాతికి అంకితం చేశారని,దీంతో ఈ పరిసర ప్రాంతాల్లో గల రైతులలో ఆనందం వెల్లి వెలిసిందని,కాలక్రమేనా జలాశయం నిర్వహణ కొరవరడంతో సంబంధిత శాఖ అధికారుల అలసత్వం మూలంగా అనాధారణకు గురవుతోందని అన్నారు.ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టి 24,640 ఎకరాలకు సాగునీరు అందించుట లక్ష్యం కాగా,ప్రకృతి ప్రకోపానికి గురవడం వెరసిగత జగన్ నాయకత్వంలో గల వైసిపి ప్రభుత్వం,సీఎం చంద్రబాబు నేతృత్వంలో గల ప్రస్తుత కూటమి ప్రభుత్వ పెద్దలునిరాదరణతో మరమ్మతులకు గురై పడి ఉందన్నారు.జలాశయానికి కుడి,ఎడమల కాలువల ద్వారా రైతులకు కావలసిన సాగునీటిని అందించడంలోనూ,మరి ముఖ్యంగా జలాశయం బాధిత గ్రామాలకు చెందిన ఒడిస్సా ప్రభుత్వ వివాదానికి సంబంధించి సమస్యను పరిష్కరించడంలోనూ ఇప్పటికీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం సైతం దోబూచులాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకను ప్రస్తుత కూటమి ప్రభుత్వ పెద్దలు వేరసి సంబంధిత సాగునీటి శాఖ అధికారులు మేల్కొని పై ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిర్మాణానికి,నిర్వహణకు చిత్తశుద్ధితో కృషి చేయవలసిందిగా చిన్నారావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొమరాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హిమరీక భాస్కరరావు,గిరిజన సంఘం హక్కుల పోరాట కమిటీ ప్రతినిధులు మోసూరు నాగభూషణ్,మోసూరు త్రినాథ్,యువజన సంఘం అధ్యక్షుడు కొండ గౌరి చరణ్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పిల్లా సతీష్.**



**పరవాడ: పెన్ పవర్: అక్టోబర్ 04:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు పిల్ల సతీష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం తాడి గ్రామంలో నిర్వహించిన కార్యకర్త సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్డీఏ కూటమిలో భారతీయ జనతా పార్టీ భాగస్వామిగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న నిధులను, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం స్థానిక ఎన్నికల గురించి చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మండల ప్రభారి జే వి ఎస్ రాజు, సీనియర్ నాయకులు ముత్యాల అప్పారావు, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు కూండ్రపు సోమనాయుడు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు దత్తి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దాలిబోయిన సంజీవరావు మరియు మండల ప్రధాన కార్యదర్శులు బంతికొరు గోవిందరాజు ,పండూరి రమేష్ తదితర మండల పదాధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొత్స అనూషను కలిసిన పార్టీ ప్రతినిధులు



**ఆనందపురం, పెన్ పవర్,అక్టోబర్ 04:**భీమిలి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బొత్స అనూషను ఆనందపురం మండల పార్టీ సామాజిక మాధ్యమాల అధ్యక్షుడు మతికాన నారాయణరావు, సామాజిక మాధ్యమాల విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కుమార్ ఆదివారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొత్స అనూషకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల విభాగం పనితీరుపై చర్చించినట్లు వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం చేయూత.

మృతుల కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**హుకుంపేట పెన్ పవర్ అక్టోబర్ 4.**హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ జంబువలస, మజ్జి వలస గ్రామాలకు చెందిన సాలెబు రత్నకుమారి, సాలెబు త్రిష, సాలెబు పవిత్ర జలపాతం లో మునిగి మృతి చెందిన విషయం విధితమే మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. వాటికి సంబంధించిన చెక్కులను ఆదివారం సాయంత్రం బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనాయకులు నారా లోకేష్ కి దొన్ను దొర కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. ఆరోజు ముగ్గురు బిడ్డలు చనిపోయినప్పుడు తన హృదయం ద్రవించి పోయిందని ఆ కుటుంబాలను పరామర్శించినప్పుడు కన్నీళ్లు ఆగలేదన్నారు. ఎలాగైనా ఈ కుటుంబాలను ఆదుకోవాలని తాను నిర్ణయించుకొని ముఖ్యమంత్రి కు ప్రత్యేకంగా దీని గురించి వివరించడం జరిగిందన్నారు. సీఎం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహకారం అందిద్దామని భరోసా ఇచ్చారన్నారు. తాము ఈ ప్రమాదానికి సంబంధించిన అనే వివరాలు పెట్టిన తర్వాత వెంటనే ఈ సీఎం సహాయ నిధి నుంచి ఒక్కొక్క కుటుంబానికి లక్ష చొప్పున మంజూరు చేశారన్నారు. పెద్ద మనసుతో బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆలోచన చేసిన నారా చంద్రబాబు నాయుడు, మరియు పవన్ కళ్యాణ్ మరియు లోకేష్ లకు గిరిజన ప్రజల తరఫున బాధిత కుటుంబాల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కష్ట కాలంలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా అండగా నిలిచినందుకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పాంగి రవీంద్ర, జన్నీ అప్పారావు, మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు, ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, జనసేన మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి కూడేల్ నూకరాజు, అనంతగిరి మండలం మాజీ ప్రధాన కార్యదర్శి తడబారికి ఆనందరావు,
టీ ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు కొర్ర సంతోష్, యూనిట్ ఇన్చార్జి కొర్ర నర్సింగ్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తామర్ల సుబ్బారావు, పంచాయతీ అధ్యక్షుడు పాంగి దాసుబాబు, టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా ఇద్దరికీ తీవ్ర గాయాలు...!

విశాఖ కేజీహెచ్ లో చికిత్స



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 4:** ద్విచక్ర వాహనంతో అతివేగంగా ప్రయాణించడ వల్ల అదుపుతప్పి ఆర్ అండ్ బి రోడ్డు లో ఉన్న భారీ గుంతలో బోల్తాపడిన ఘటనలో ఇద్దరకు తీవ్ర గాయాలయ్యాయి. కొయ్యూరు మండలం అంతాడ గ్రామానికి చెందిన సాలెబు వెంకటరమణ, ఉల్లి చిన్నబ్బాయి, గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న గుంతలో శనివారం రాత్రి పడిపోవడంతో ఇద్దరకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అటుగా వెళుతున్న స్థానికులు కృష్ణ దేవి పేట పోలీసులకు, 108కు సమాచారం అందించడంతో ఇరువురిని వైద్య సేవలు నిమిత్తం నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే మెరుగైన వైద్యం నిమిత్తం వారిద్దరని విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించచి వైద్యం అందిస్తున్నట్లు తెలిసింది..

## తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి...!

- వాహనచోదకులకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరిక



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 4 :** వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ అన్నారు. ఆదివారం కాకరపాడు జంక్షన్ లో వాహన తరిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ వర్మ వాహనచోదకులకు ఉద్దేశించి మాట్లాడుతూ... తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని లేనియెడల జరిమానా విధించడం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యం.......

- పల్లె పండుగ 3.0తో గ్రామాలకు అభివృద్ధి పనులు......
- వైబీ పట్నం, గన్నవరం, మాసయ్యపేటలో రూ.72 లక్షలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన......
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ......




**నాతవరం, పెన్ పవర్ (అక్టోబర్ 04);** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపడుతున్నామని తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాతవరం మండలంలోని వైబీ పట్నం, గన్నవరం, మాసయ్యపేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తోందన్నారు. పల్లె పండుగ 3.0లో భాగంగా వైబీ పట్నం గ్రామానికి రూ. 32 లక్షలు, గన్నవరం, మాసయ్యపేట గ్రామాలకు రూ. 20 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. మూడు గ్రామాలకు కలిపి మొత్తం రూ. 72 లక్షలతో సిమెంట్ రోడ్ల పనులు చేపడుతున్నట్లు వివరించారు. వైబీ పట్నం గ్రామానికి గతంలో పంచాయతీ భవనానికి కూడా నిధులు మంజూరయ్యాయని, దీంతో గత రెండు సంవత్సరాల కాలంలో ఆ గ్రామానికి మొత్తం రూ. 1.32 కోట్ల మేర నిధులు సమకూరినట్లు ఆయన తెలిపారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులపై ఉందని కరక సత్యనారాయణ అన్నారు. మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి పనులను నాణ్యతతో పూర్తి చేస్తే గ్రామాలకు శాశ్వత మౌలిక వసతులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, గన్నవరం పీఏసీఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసిదేవుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కూంద్రపు అప్పలనాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మేడపురెడ్డి లోవరాజు, బూత్ కన్వీనర్ కే. పైడియ్యానాయుడు,టీడీపీ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సత్తార్, మాజీ ఎంపీటీసీ సత్తుల రాజబాబు, ధారకొండ మణికృష్ణ,భాస్కర్ రావు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ లో ఏపీ ఆర్ విద్యార్థుల ప్రతిభ...!

అండర్ 14, అండర్ 17 లో 28 మంది విద్యార్థులు ఎంపిక



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 4 :** స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ 70 వ 2026–27 గాను 28 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సిం మూర్తి తెలిపారు. అక్టోబర్ 1న జరిగిన ఈ గేమ్స్ లో అండర్ 14 విభాగంలో వాలీబాల్ ఇద్దరూ, కోకోలో ఇద్దరు, కబాడీ ఆరుగురు, షటిల్ ఇద్దరు, అలాగే అండర్ 17 విభాగంలో వాలీబాల్ ఆరుగురు, కబాడీ ఆరుగురు, కోకో ఇద్దరూ షటిల్ ఇద్దరు ఎన్నికైనట్లు తెలిపారు. విద్యార్థులప్రతిభ కనబరిచిన అందుకు సహాయ సహకారాలు అందించిన పీడీ పీఈటీలకు ప్రత్యేక కృతజ్ఞతలు పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## కరువు ఛాయల్లో అల్లూరు జిల్లా

- గిరిజన రైతులను ఆదుకునేందుకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
- వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు



**అరకులోయ పెన్ పవర్ అక్టోబర్ 4 :**అల్లూరి సీతారామరాజు జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సాధారణ వర్షపాతం 889.8 మి.మీ. కాగా, ఇప్పటివరకు 739.5 మి.మీ. మాత్రమే నమోదైందని, దీంతో 16.9 శాతం లోటు వర్షపాతం నెలకొన్నదని తెలిపారు. జిల్లాలోని 11 మండలాల్లో ఏడు మండలాలు లోటు వర్షపాతంతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వాటిని కరువు మండలాలుగా ప్రకటించకపోవడం బాధాకరమన్నారు.

వర్షాభావం కారణంగా వరి నాట్లతో పాటు కాఫీ, మిరియాలు, రాజ్మా, పసుపు, అల్లం, రాగులు, కూరగాయల సాగుపై తీవ్ర ప్రభావం పడిందని పేర్కొన్నారు. దీంతో గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం లేదా రీషెడ్యూల్ చేయాలని కోరారు. అలాగే గిరిజన గ్రామాల్లో తాగునీరు, పశుగ్రాసం అందుబాటులో ఉంచడంతో పాటు, తదుపరి సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ఉచితంగా అందించాలని శెట్టి అప్పాలు ప్రభుత్వాన్ని కోరారు. అల్లూరి జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి గిరిజన రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంద్రాని రవికుమార్ జ్ఞాపకార్థం మెగా వైద్య శిబిరం





**పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు**

**మందులు అవసరమైన వారికి కంటి అద్దాల పంపిణీ**

**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 4 :** విశాఖపట్నం పెందుర్తి నియోజకవర్గం 88వ వార్డు నరవ గ్రామంలో జనసేన పార్టీ వార్డు అధ్యక్షుడు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన జనసేన కుటుంబ సభ్యుడు సంద్రాని రవికుమార్ జ్ఞాపకార్థం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ, సంద్రాని రవికుమార్ తమ జనసేన కుటుంబంలో ఎంతో ఆత్మీయుడని, ఆయన జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సేవా కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలతో పాటు మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. అదేవిధంగా సాయి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన వారికి 50 శాతం వరకు సబ్సిడీతో అద్దాలు అందించే ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన పేదలకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలు అందించనున్నట్లు వెల్లడించారు. క్లోవ్ డెంటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత దంత వైద్య పరీక్షలను కూడా నిర్వహించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు అందించారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జనార్ధన శ్రీకాంత్ కోరారు. ఒకరి జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమం అనేకమంది ప్రజలకు ఆరోగ్య ప్రయోజనం కలిగించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గవర సత్తిబాబు, 88వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంతకోరు శివ, జనసేన నాయకులు లింగం వాసు, గవర అప్పలరాజు, ప్రవీణ్, నవీన్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పశ్చిమలో జనసేనకు పెరుగుతున్న ఆదరణ





- పద్మనాభనగర్‌లో యువత భారీగా చేరికలు
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై జనసేనలోకి యువత
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్న నూతన నాయకులు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, అక్టోబర్ 4 :** జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో జనసేన పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువత జనసేన పార్టీలో చేరారు. వార్డు నాయకులు ధవళ గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు యువకులు జనసేన పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కర రావు నూతనంగా పార్టీలో చేరిన యువతకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. యువత పెద్ద సంఖ్యలో జనసేనలోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని పార్టీకి మరింత బలం చేకూర్చాలని సూచించారు.

**యువతకు ప్రాధాన్యం..ప్రజా సేవే లక్ష్యం : బెహరా**

ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో యువత భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు. పద్మనాభనగర్‌లో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం : ధవళ గోపాల్**

ధవళ గోపాల్ మాట్లాడుతూ పద్మనాభనగర్‌లో జనసేన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం జనసేనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. నూతనంగా పార్టీలో చేరిన యువతను కలుపుకొని వార్డులో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తారని పేర్కొన్నారు. జనసేనలో చేరిన నూతన నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై జనసేనలో చేరినట్లు తెలిపారు. పార్టీ అప్పగించే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటామని, పద్మనాభనగర్‌లో జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. జనసేన పార్టీలో చేరిన వారిలో కొటాన నరేష్, రాపర్తి అప్పారావు, సాలాపు ఉపేంద్ర, రాపర్తి కిరణ్, మండల సురేష్, సంతోష్, దుద్దుపూడి కిరణ్, కంచిపాటి రమేష్, సాలాపు గోపి, రాజు, సాయి, కిరణ్, తాహిత్, కంపర రమేష్, నవీన్, జనార్దన్, శంకరాపు గణపతి, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కంపర కోటేశ్వరరావు, ధవళ మోహన్, గొడ్డు నాగరాజు, బి. జగ్గారావు, బలిరెడ్డి శ్రీను, ధవళ మారయ్య, శ్రీను, ఉప్పిలి కనకరాజు, ఈ.వి. రమణ, గొంతిన శ్రీను, యు. రాజు, ఇల్లపు సురేష్, సుబ్రహ్మణ్యం, షేక్ వల్లి తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువత చేరికతో పద్మనాభనగర్‌లో జనసేన శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరం






- 170 మందికి వైద్య సేవలు..
- రక్త, థైరాయిడ్ పరీక్షలతో పాటు ఎక్స్‌రే, ఈసీజీ సేవలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 4:**రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 170 మంది రోగులు వైద్య సేవలను వినియోగించుకున్నట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ వెలమ స్నేహా మాధురి తదితర వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు, చికిత్స అందించారు. మొత్తం 170 మందికి వైద్య సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

శిబిరంలో 67 మందికి రక్త పరీక్షలు, 12 మందికి థైరాయిడ్ పరీక్షలు, 10 మందికి ఎక్స్‌రేలు, ఒకరికి ఈసీజీ పరీక్ష నిర్వహించారు. అలాగే 19 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులతో పాటు వారికి సహకరించిన సహాయకులకు రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నిరంతరం వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మిషన్ ప్రతినిధి లక్కా వెంకటేష్ తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, రామకృష్ణ మిషన్ సిబ్బంది, వాలంటీర్లు గిరిరాజ్ కృష్ణ, కె. దివాకర్ రెడ్డి, లక్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అరబీరులో మంచినీటి సౌకర్యం కల్పించాలి

- గ్రామస్తులుకు ఊట నీళ్లే దిక్కు.
- సంబంధిత అధికారులు స్పందించాలి.
- టీడీపీ నాయకుడు చెండా బాపూజీ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 04.** మండలంలో మాకవరం పంచాయితీ, అరబీరు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందనీ, గ్రామస్తులు ఊట గెడ్డ నీరే త్రాగునీరుగా వినియోగిస్తున్నారని, గ్రామంలో ఉన్న రక్షిత నీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ నాయకుడు చెండా బాపూజీ తెలిపారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని, అయితే గ్రామానికి వెంటనే పైప్‌లైన్ ద్వారా సురక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మంచినీటి ఎద్దడినీ తీర్చేందుకు బోరు మరమ్మతులు చేసి శాశ్వత మంచి నీటి సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో బాబురావు, మంగళ, సోన్ను, మోహన్, భాస్కర్, సుందర్ రావు, సైమన్, కృష్ణ, కామేష్, గోపాల్, సిధేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

- సాఫ్ట్‌వేర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఘన సత్కారం
- భారీగా పాల్గొన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు



**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 4 :** పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో సాఫ్ట్‌వేర్ బాయ్స్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన వినాయక ఆలయాన్ని మాజీ మంత్రి, చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడివాడ అమర్నాథ్, పెందుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుడిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక ఆలయానికి విచ్చేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్‌లకు సాఫ్ట్‌వేర్ బాయ్స్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చేపడుతున్న ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను వారు అభినందించారు. వినాయకుడి ఆలయాన్ని ఏర్పాటు చేసి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావనతో పాటు ఐక్యత, సేవా స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్, మన్యం జిల్లా పరిశీలకులు శరగడం చిన అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఉప్పిలి కనకరాజు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాఫ్ట్‌వేర్ బాయ్స్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ మిశ్రా నగర్లో కోసిరెడ్డి గణేష్ సంతాప సభ.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 4:** స్థానిక వినోద్ మిశ్రా నగర్లో ఇటీవల అకాల మరణం పొందిన సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ వ్యవస్థాపకులు,పార్టీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ సంతాప సభ ఆదివారం నిర్వహించారు. సభలో తొలుత దివంగత ఉద్యమ నేత కోసిరెడ్డి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం జరిగిన సంతాప సభలో ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా గణేష్ తో ఉన్న అనుబంధాన్ని ప్రతి ఉద్యమంలో పాల్గొన్న స్థానిక నాయకులు భావోద్వేగంతో ప్రసంగిస్తూ కంటతడి పెట్టుకున్నారు. ఈ సంతాప సభలో అడ్వకేట్ చలపతి మాట్లాడుతూ కోసిరెడ్డి గణేష్ మృతి మా అందరికీ తీరని లోటు. పేద ప్రజల కోసం, కార్మికుల కోసం, ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి.సంఘాన్ని స్థాపించి, దాని కోసం పడిన కష్టం, త్యాగం ఎనలేనిది.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత.రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను, కార్మికులపై జరుగుతున్న దాడులను ఖండించారు. గణేష్ చూపిన మార్గంలోనే అందరం ఐక్యంగా, కలిసి కట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన సూచనలు, మార్గదర్శకత్వంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. వినోద్ మిశ్రా పార్టీ నూతన గౌరవ అధ్యక్షురాలుగా కొసిరెడ్డి అచ్యుత,అధ్యక్షుడిగా కొసిరెడ్డి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కందుల కృపా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గండేటి నాగమణిలను కమిటీ అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని,భవిష్యత్తులో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.అనంతరం ప్రజా సమస్యలపై చర్చించి, పలు తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో కోసిరెడ్డి అచ్యుత, కర్నాకుల వీరాంజనేయులు, ఐ. సూర్యనారాయణ, సి.పి.ఎం అధ్యక్షులు బాజీ, పాకలపాటి సోమరాజు,గుమ్మడి పాదలమ్మ,కందుల వరలక్ష్మి, కొసిరెడ్డి ప్రసాద్, తదితరుల సంఘ పెద్దలు,సంఘ సభ్యులు, వీర మహిళలు,స్థానికులు గణేష్ కు నివాళులర్పించారు..

## కోలంక శివాలయ ప్రాంగణంలో సూర్య నమస్కారాలు



**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 4:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత వసంతాల సందర్భంగా నిర్వహిస్తున్న శాఖా సప్తాహం కార్యక్రమంలో భాగంగా కోలంక గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో సూర్య నమస్కారాలు,యోగా కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు, యువత అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కామశెట్టి రవిశంకర్,చెక్క రామప్రతాప్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ యువతలో సామాజిక చైతన్యం, దేశభక్తి, సేవాభావం,సామాజిక సమరసతను పెంపొందించడమే శాఖా సప్తాహం ఉద్దేశమన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు, చిన్నారులు, యువత పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలి.

-మండల బిజెపి కార్యవర్గ సమావేశంలో కుండల సాయికుమార్ యాదవ్





**కిర్లంపూడి,పెన్ పవర్,అక్టోబర్ 04:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కుండల సాయికుమార్ యాదవ్ అన్నారు.కిర్లంపూడి మండలం బిజెపి కార్యవర్గ సమావేశం మండల కేంద్రమైన కిర్లంపూడి ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, పివిఎన్ మాధవ్ ఆదేశాలతో , కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచన మేరకు,నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కుండల సాయి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రదానంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు.సెప్టెంబర్ 17 తారీఖున భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జరుపుకునే జయంతి ఉత్సవాలు గురించి,బూత్ స్థాయి నుండి పార్టీ ని బలోపేతం చేయడమే కాకుండా,కొత్తవారిని జాయిన్ చేసుకోవడం గురించి చర్చించారు.ఈ సందర్భంగా సాయికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎవరైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు ముందుగా తనకు తెలియజేస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఘంటసాల గోవిందరాజులు, కాకినాడ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కందా వీరస్వామి,కాకినాడ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కంటా కాశీ విశ్వనాథం, కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శిలు కోనేటి శ్రీనివాసరావు, మిరియాల వెంకటేష్ , మండల ఉపాధ్యక్షులు కొప్పిశెట్టి జగదీష్, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి దొడ్డా అప్పారావు, జిల్లా పిఆర్ఓ ఘంటసాల నాగరాజు,పెదగాడ లోవరాజు, బోనగిరి కాశీ విశ్వనాథం, మండల ఓబిసి అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ , బిజెపి మండల పూర్వ అధ్యక్షులు యాదలి రాంబాబు, మండల ఓబిసి ప్రధాన కార్యదర్శి నైదాన రవి, మండల కార్యదర్శులు కోలా కృష్ణ, దొడ్డ రామచంద్ర రావు, యువమోర్చా అధ్యక్షులు పడాల శివ,మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి యువరాజు, జోకా సత్తిబాబు, కర్రి పురుషోత్తం, కిర్లంపూడి మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు గండే సూర్యరావు, నాయకులు, పెద్ద సంఖ్యలో,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంఖవరం గ్రామంలో జనసేన నాయకుడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు సుడిగాలి పర్యటన....





**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 04 :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు శంఖవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుని స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ముందుగా శంఖవరం గ్రామ జనసేన పార్టీ నాయకుడు మేకల కృష్ణను వరుపుల సుబ్బారావు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశమై గ్రామంలో పార్టీ పరిస్థితి, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

ఇటీవల వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరిన నేపథ్యంలో ఆయన శంఖవరం పర్యటనకు రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో వరుపుల సుబ్బారావు వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మను పరామర్శించిన సుబ్బారావు

పర్యటనలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మను వరుపుల సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాజకీయంగా భిన్న పార్టీలకు చెందిన నాయకుల తోనూ సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పర్యటన ద్వారా స్పష్టమైంది.

అనారోగ్యంతో ఉన్నవారికి పరామర్శ

అనంతరం శంఖవరం గ్రామానికి చెందిన బొమ్మిడి లిల్లయ్య, పర్వత సోమన్న దొరలను వరుపుల సుబ్బారావు పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం

వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

తదుపరి శంఖవరం గ్రామంలో నిర్వహించిన 'మనసులో మాట' రిపోర్టర్ షేక్ జిలాని వివాహ వేడుకలకు వరుపుల సుబ్బారావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో పాల్గొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులతో ఆత్మీయంగా మాట్లాడారు.

వరుపుల సుబ్బారావు పర్యటనలో జనసేన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఆయనకు తమ అభిప్రాయాలను తెలియజేశారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు చర్చించినట్లు సమాచారం.

ప్రత్తిపాడు నియోజకవర్గానికి గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వరుపుల సుబ్బారావు, ఇటీవల జనసేన పార్టీలో చేరడం నియోజకవర్గ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే సంప్రదింపుల కమిటీ సభ్యులు, జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు, పొలం వెంకటరత్నం, ఆచంట వెంకటేశ్వర రావు, చాగంటి అప్పారావు, పర్వత రామకృష్ణ, బొమ్మిడి చిట్టయ్య, బొర్రా సత్తిబాబు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తునిలో మహిళ దారుణ హత్య



**గాంధీ సత్రం వంటశాలలో మృతదేహం లభ్యం.**

**పెన్ పవర్ ప్రతినిధి కాకినాడ (తుని) అక్టోబర్ 04 :**కాకినాడ జిల్లా తుని పట్టణంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గాంధీ సత్రం ఆవరణలోని వంటశాలలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలిని తుని మండలం ఎన్.ఎస్. వెంకటాపురం గ్రామానికి చెందిన లిగుడాల వెంకటలక్ష్మి (60)గా గుర్తించారు. అర్ధరాత్రి సమయంలో వెంకటలక్ష్మిని గాంధీ సత్రం ఆవరణలోకి తీసుకొచ్చిన నిందితుడు.. ఆమెపై అత్యాచారం చేసి అనంతరం హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.

కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడి ఆచూకీ కోసం గాంధీ సత్రం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను సేకరిస్తున్నారు. కాకినాడ నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

పట్టణ సీఐ గీతా రామకృష్ణ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు కొనసాగుతోంది. హత్య జరిగిన ప్రదేశాన్ని క్రైమ్ సీఐ అంకబాబు, ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు పరిశీలించారు. తుని పట్టణ, తుని రూరల్, కోటనందూరు ఎస్ఐలు దర్యాప్తులో పాల్గొన్నారు.

నిందితుడిని గుర్తించి త్వరితగతిన అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి.

-ప్రత్తిపాడు మండలం వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో ముద్రగడ గిరిబాబు.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్, 04:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఆదివారం ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిశెట్టి బుల్లిరామకృష్ణ (నాని) అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి చోటా పోటీ చేయడమే కాకుండా, విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలి అన్నారు. 2029 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీలో వివిధ హోదాలో పదవులు పొందిన నాయకులకు గిరిబాబు చేతుల మీదుగా ఐడి కార్డులను పంపిణీ చేశారు.ఇటీవల పదవి కాలం ముగిసిన మాజీ జెడ్పిటిసి రాజరాజేశ్వరి, ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,తోపాటు మండలంలోని పలువురు వైసిపి స్థానిక ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ జెడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, మాజీ వైస్ ఎంపీపీ బంకు శ్రీను,వైసిపి నాయకులు గొల్లపల్లి దొరబాబు, బెహరా దొరబాబు,దలే చిట్టిబాబు, జలిగంపల ప్రభాకర్ రావు, గొనగాల అప్పలరాజు, దాడిశెట్టి నూకాపతిరావు, రాపా గుర్రాజు,శెట్టి సత్తిరాజు,వడ్డి సూరిబాబు, శేరు కృష్ణ, జువ్వల చినబాబు, గోళ్ళ శేఖర్ బాబు మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపాలెం పరిసర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాజులూరు, పెన్ పవర్,అక్టోబర్ 4:** మండల పరిధిలోని గొల్లపాలెం పరిసర ప్రాంత ప్రజలు రాత్రివేళల్లో ఇళ్లు, దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇళ్లను వదిలి దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బ్యాంకులు, బంగారు ఆభరణాల దుకాణాలు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని, అపరిచితుల నుంచి వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులకు డబ్బులు పంపవద్దని హెచ్చరించారు.బైక్‌పై నుంచి పడినట్లు నటించడం, డబ్బులు కింద పడిపోయాయని చెప్పి దృష్టి మరల్చడం వంటి పద్ధతుల్లో మొబైల్ ఫోన్లు, పర్సులు దొంగిలించే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆటోలు, బస్సుల్లో ప్రయాణించే మహిళలు బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులు,ఏటీఎంల వద్ద అపరిచితులకు ఏటీఎం కార్డు,పిన్, ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రజల అప్రమత్తతే వారి రక్షణ అని పోలీసులు పేర్కొన్నారు.

# లోవ తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్న 12 వేల మంది భక్తులు





**ఒక్కరోజులో రూ. 7.04 లక్షల ఆదాయం**

**పెన్ పవర్ ప్రతినిధి కాకినాడ (లోవ) అక్టోబరు 04:** కాకినాడ జిల్లా తుని మండలం లోవలోని శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 12 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.ఆదివారం ఆలయానికి వివిధ మార్గాల ద్వారా మొత్తం రూ. 7,04,199 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు తెలిపారు. ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 1,88,640, పూజా టికెట్ల ద్వారా రూ. 3,72,500, కేశఖండన టికెట్ల ద్వారా రూ. 7,040, వాహన పూజలు, ఇతర సేవల టికెట్ల ద్వారా రూ. 16,028, వసతి గదుల ద్వారా రూ. 62,160, ఇతర విరాళాల ద్వారా రూ. 55,041, వేద ఆశీర్వచనం ద్వారా రూ. 2,790 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పెంటకోట భాస్కర సత్యనారాయణ పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

## అరటి చెట్టు మొదలులో ఏడు గెలలు.. మెరకపాలెంలో అరుదైన వింత. ఆశ్చర్యపోతున్న స్థానికులు





**పెన్ పవర్ ప్రతినిధి కోనసీమ జిల్లా (రాజోలు)**సాధారణంగా అరటి చెట్టుకు పైభాగంలో ఒక గెల మాత్రమే ఏర్పడుతుంది. అయితే ఇందుకు భిన్నంగా ఒకే అరటి చెట్టు మొదలులో ఏకంగా ఏడు గెలలు ఏర్పడిన అరుదైన ఘటన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం మెరకపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఎలుమర్తి బాబూరావు పొలంలోని అరటి చెట్టుకు ఇలా ఏడు గెలలు రావడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణంగా అరటి చెట్టు కాండం పైభాగంలో గెల ఏర్పడటం సహజం. కానీ ఈ చెట్టుకు మాత్రం మొదలును ఆనుకుని వరుసగా ఏడు గెలలు ఏర్పడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వింతను చూసిన రైతులు, గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ అరుదైన విషయం గురించి తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు బాబూరావు పొలానికి చేరుకుని చెట్టును ఆసక్తిగా తిలకిస్తున్నారు. పలువురు తమ సెల్‌ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకుంటున్నారు. సాధారణంగా కనిపించే అరటి చెట్టుకు ఇలా ఒకేసారి ఏడు గెలలు ఏర్పడటం తమకు ఇంతవరకు చూడలేదని పలువురు రైతులు చెబుతున్నారు. అరటి చెట్టులో ఈ అసాధారణ మార్పునకు గల కారణాలపై వ్యవసాయ నిపుణులు పరిశీలన జరిపితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ అరుదైన అరటి చెట్టు మెరకపాలెం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## మూడు నెలల్లో స్థానిక పాలన ఏర్పాటు చేయాలి



**కాకినాడ రూరల్, పెన్ పవర్,అక్టోబర్ 4:** ఇంద్రపాలెంను కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి, మూడు నెలల్లో స్థానిక పాలనను ఏర్పాటు చేయాలని ఇంద్రపాలెం పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. వాసంశెట్టి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన పౌర సమీక్షలో ఈ అంశంపై చర్చించారు. మార్చి 24, 2026న ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం. 65 ఆధారంగా మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం విలీన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.గత 15 ఏళ్లుగా స్థానిక పాలన లేకపోవడంతో ఇంద్రపాలెంలో పౌర సౌకర్యాల అభివృద్ధికి ఆర్థిక సంఘం నిధులు అందడం లేదని సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు తెలిపారు. కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేయాల్సిన ఆరు గ్రామాలను అధికారికంగా కార్పొరేషన్ పాలనలోకి తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం, మున్సిపల్ డైరెక్టరేట్ చర్యలు చేపట్టి, అనంతరం స్థానిక పాలన ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మూడు నెలల్లోగా చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొప్పిశెట్టి శ్రీనివాసరావు, పెద్దింశెట్టి రామకృష్ణారావు, వాసంశెట్టి చంద్రరావు, మోహనరావు, పద్మరాజు, చింతపల్లి అజయ్‌కుమార్, తుమ్మలపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## పెనికేరులో రూ.47 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం





- బీసీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన
- సీసీ రోడ్ల ప్రారంభం
- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే బండారు.

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 04:**కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నామని, ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో ఆదివారం రూ. 47 లక్షల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఓఎన్‌జీసీ సీఆర్‌సీ నిధులు రూ. 14 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, మండల ప్రజా పరిషత్ నిధులు రూ. 8 లక్షలతో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన రహదారులు, కమ్యూనిటీ భవనాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. పెనికేరు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెనికేరు గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. పెనికేరు గ్రామ సమగ్ర అభివృద్ధికి టీడీపీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు చూపుతున్న చొరవ, అందిస్తున్న సహాయ సహకారాలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని ఈదర చిన్నబాబు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సౌభాగ్యదాయిని చింతలూరు నూకాలమ్మకు పసుపు కుంకుమలతో అలంకరణ



**ఆలమూరు, పెన్ పవర్ అక్టోబర్ 04:**రానున్న భాద్రపద అమావాస్య సందర్భంగా ఆదివారం నాడు ప్రముఖ పుణ్యక్షేత్రం సౌభాగ్యదాయిని చింతలూరు నూకాలమ్మ అమ్మవారిని పసుపు కుంకుమలతో అలంకరించారు. ఏడు కేజీల పసుపు, మూడు కేజీల కుంకుమ ప్యాకెట్లుగా రూపొందించి అమ్మవారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సామర్లకోటకు చెందిన దీపారాధన సంఘం సభ్యులు ఈ అలంకరణ నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ అమావాస్య వరకు అమ్మవారు ఈ రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, చైర్మన్ వీరి అప్పారావు, సభ్యులు గన్ని వెంకట్రావు,పసుపులేటి వీరబాబు తెలిపారు. సౌభాగ్యవల్లి అయిన అమ్మవారిని భక్తులంతా దర్శించుకుని తరించాలని వారు పిలుపునిచ్చారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహనకు ఉచిత కౌన్సెలింగ్

**చిన్నారుల్లో ఫోబియాల నివారణపై అవగాహన**



**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 4:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలిలోని అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అన్నపూర్ణ ప్రజా వైద్యశాలలో ప్రముఖ మనస్తత్వవేత్త డాక్టర్ శ్యామ్ జాదూగర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారుల్లో కనిపించే వివిధ రకాల భయాలు, ఫోబియాలను గుర్తించి వాటిని అధిగమించే విధానాలపై అవగాహన కల్పించారు. చిన్నారులు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా పలు అంశాలను వివరించారు. మానసిక ఆరోగ్యంపై అపోహలను తొలగించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో నిపుణుల సలహాలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు ఉచిత ఆన్‌లైన్ సైకలాజికల్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డాక్టర్ శ్యామ్ జాదూగర్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు లేదా కౌన్సెలింగ్ అవసరమైన వారు 9866372645 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## నిత్యవసర ధరలను అదుపు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**ఎన్నికల హామీలన్నీ నీటిమూటలే.. వైఎస్సార్‌సీపీ నేత మలిరెడ్డి పాపారావు విమర్శ**



**గండేపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 04:**ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలుగా మారాయని, మరోవైపు రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీల విభాగం కార్యదర్శి మలిరెడ్డి పాపారావు విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం వినియోగించే బియ్యం, వంటనూనెలు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. బహిరంగ మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. పేదలకు సబ్సిడీపై నిత్యావసర సరుకులు అందించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం ధరల నియంత్రణను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించేలా చర్యలు చేపట్టాలని మలిరెడ్డి పాపారావు డిమాండ్ చేశారు

## కార్తీక మాసంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



**పెన్ పవర్ ప్రతినిధి కాకినాడ (అన్నవరం) అక్టోబర్ 04:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రత్నగిరి కొండపై కొలువై ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టేందుకు దేవస్థానం అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, వైదిక కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు అవసరమైన స్వామివారి దర్శనం, క్యూలైన్లు, వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, అన్నప్రసాదం, భద్రత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

కార్తీక మాసంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన, ప్రశాంతమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు దేవస్థానం అన్ని విధాలుగా సిద్ధమవుతున్నట్లు అధికారులు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com